:: " సుందరకాండ పఠనం " - కార్యక్రమ ప్రారంభంలో ... :: (21.07.2021)

రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు - గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్

**01.** పల్లవి :

ఈతడే రఘురాము డీతడేకాంగవీరుడు ।
ఈతడు చేసిన చేత లెన్నియైనా కలవు ॥ ॥ ఈతడే ॥

**02.** చరణం :

ఖరదూషణాదులను ఖండతుండములు సేసె ।
అరుదుగా వాలినొక్క యమ్ముగ నేసె ।
సరవి కొండలచేత సముద్రము బంధించె ।
ఇరవై విభీషణునికిచ్చె లంకారాజ్యము ॥ ॥ ఈతడే ॥

**03.** చరణం :

కూడపెట్టె వానరుల, కుంభకర్ణాది దైత్యుల ।
తోడనే రావణుజంపె దురము గెల్చె ।
వేడుకతో సీతాదేవి గూడెను పుష్పకమెక్కె ।
ఈడు జోడై సింహాసన మేలె నయోధ్యలోన ॥ ॥ ఈతడే ॥

**04.** చరణం :

పుడమి యంతయు గాచె పొందుగా తనంతలేసి ।
కొడుకుల గాంచెను కుశలవుల ।
యెడయక శ్రీ వేంకటేశుడై వరములిచ్చె ।
అడరి తారక బ్రహ్మమై ఇదె వెలసె ॥ ॥ ఈతడే ॥

- - -